నేడు రక్తదాన శిబిరం

శ్రీరాంపూర్, నవంబర్ 9 : ఈ నెల 10న ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా కొత్తరోడ్ హన్మాన్ మందిర్‌లో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు వెల్మరెడ్డి శివారెడ్డి, గౌరవ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ పేర్కొన్నారు. భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

రైలు ఢీకొని ఒకరి మృతి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 9: మంచిర్యాల జిల్లా కేంద్రంలో హమాలీవాడ రైల్వే గేటు వద్ద శనివారం గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందినట్లు మంచిర్యాల రైల్వే ఎస్ఐ మహేందర్ తెలిపారు. శనివారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హమాలీవాడ రైల్వే గేటు వద్ద నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనక నుంచి వచ్చిన సింగరేణి ఫ్యాసింజర్ ఢీ కొనడంతో తీవ్ర గాయాలు కాగా ట్రాక్ మెన్ గుర్తించి 108 ద్వారా మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతు మృతి చెందాడు. ఎలాంటి ఆధారాలు లభించలేదని మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. వివరాలకు 8712658596, 9701 112343 నంబర్లలో సంప్రదించాలన్నారు.

లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు

బెల్లంపల్లి, నవంబర్ 9 :కార్తీక పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 11న సాయంత్రం ఆరు గంటలకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష దీపోత్సవ ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఏర్పాట్ల పనులను శనివారం బెల్లంపల్లిలోని ఏఎంసీ గ్రౌండ్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.

BEFORE THE HONBLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT NIZAMABAD
ARB NO.236 OF 2024

Between:
M/s. Savithra Chit Fund Pvt.Ltd. Nizamabad
Represented by its foreman Mr.Y.Sudarshan
..... Disputant
And
Narwade Srinivas & Others
..... Opponents

To,
Opp No.4. Vaghmare Babu Susheel Kumar S/o. V.Ramesh Babu, Aged about 45 Yrs, Occ:SGT at MPPS Vill- Tejiguda, Mdl- Wankidi, Dist. Asifabad- 504295.

The Disputant has filed the dispute for recovery of amount and notices sent on your addresses are returned unserved. Whereas the dispute is posted for your appearance on 13-11-2024 at 11.00 A.M. you are called upon hereby to appear in person before the Hon'ble Deputy Registrar of Chits/ Arbitrator Nizamabad on the said date failure of which the dispute will be heard and decided expartee.

// By Order of the Deputy Registrar of Chits/ Arbitrator//
Sd/- Deputy Registrar of Chits/ Arbitrator, Kavitha Complex, Nizamabad

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Supervisors, Sales Excutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

CHANGE OF NAME
I, **YELMA RAGHUVARAN** (Old name) S/o. **YELMA SWAMY REDDY**, R/o. H.No.1-34, (V) Kajjarla, (Mdl) Talamadugu, Dist. Adilabad is hereby change my Name as **"YELMA RAGHU VARAN REDDY"** (New Name) as per All indentification proof except education proof hence declared.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

హామీలు నెరవేర్చడం చేతకాక విమర్శలు

• బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్

మారిశెట్టి విద్యాసాగర్

కోటపల్లి, నవంబర్ 9 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాకనే తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ అన్నారు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను విద్యాసాగర్ తీవ్రంగా ఖండించారు. శనివారం నమస్తే తెలంగాణతో విద్యాసాగర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి పాలన చేతకాక ఏం చేయాలో అర్థంకాక కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావ్‌పై పనికట్టుకొని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌పై ప్రభుత్వం ఒత్తిడి తెస్తుండడంతో ఏం చేయాలో తెలియక సీఎం రేవంత్ రెడ్డి సభలు పెడుతూ బజారు మాటలు మాట్లాడుతూ కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

తాండూర్, నవంబర్ 9 : జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు తాండూర్ లోని సుభద్ర కాలనీకి చెందిన విద్యార్థిని ఎండీ సనా అంజుమ్ ఎంపిక య్యారు. గత నెల 6న బెల్లపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. సనా అంజుమ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఈ నెల 15న రాజస్థాన్‌లో జరగబోయే పోటీల్లో పాల్గొననున్నట్లు విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థిని పలువురు అభినందించారు.

వ్యాసరచన పోటీలు

ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 9: బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల పాఠశాలలో, బాబాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించిన్నట్లు డీసీపీ యూనిట్ కౌన్సిలర్ చంద్రశేఖర్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి ఈ నెల 14 న కలెక్టరేట్‌లో కలెక్టర్ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీయూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను పక్కా భవనంలోకి మార్చాలి

బెల్లంపల్లి, నవంబర్ 9 : మహాత్మాజ్యోతి బా పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను పక్కా భవనంలోకి మార్చాలని విద్యారిథనులు తల్లిదండ్రులు కోరారు. శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదవ తరగతి పేరెంట్స్ కమిటీ సమావేశంలో తల్లిదండ్రులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో హౌస్ మాస్టర్ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల సందర్శన

నస్పూర్, నవంబరు 9 : మంచిర్యాలలోని సున్నంబట్టివాడ సాయికుంటలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం సందర్శించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయికుంట ప్రాంగణంలో స్పోర్ట్స్ స్టేడియం కోసం స్థలాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థపై అవగాహన ఉండాలి

మంచిర్యాల అర్బన్, నవంబర్ 9: విద్యార్థిదశ నుంచి బాలికలకు న్యాయ వ్యవస్థ పై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, స్థానిక సీనియర్ సివిల్ జడ్జి అర్పిత మారం రెడ్డి అన్నారు. శనివారం జాతీయ న్యాయ సేవా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎస్‌టీ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కల్పించి ఏదైనా సమస్య ఉంటే 15100 నంబర్‌కు సమాచారం అందించి సహాయం పొందాలన్నారు. అనంతరం ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం వేసే పనుల అడ్డగింత

మందమర్రి, నవంబర్ 9: మందమర్రి మార్కెట్‌లో ఓ దుకాణం యజమాని తన దుకాణం ముందు గతంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి హద్దు దాటి నూతన స్తంభాన్ని వేస్తుండగా శనివారం మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. స్థానికులు, పలువురు వ్యాపారుల ఫిర్యాదు మేరకు నిలిపివేసినట్లు మున్సిపల్ టీపీవో తిరుపతమ్మ తెలిపారు. ఈ విషయం పై విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా సదరు వ్యాపారి స్తంభం ముందుకు జరిపి కొత్తది వేసేందుకు దరఖాస్తు చేసుకుని సంస్థ నిబంధనల మేరకు డబ్బులు చెల్లించాడని తెలిపారు.

కూల్చివేతలతో వ్యాపారులను భయపెడుతున్నారు

మంచిర్యాల (ఏసీసీ), నవంబర్ 9: కూల్చివేతల పేరుతో మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేం సాగర్ రావు.. జిల్లాకేంద్రంలోని వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీ.రఘునాథ్ రావు ఆరోపించారు. రోడ్ల వెడల్పు పేరుతో వాళ్ల ఆస్తులకు నష్టం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత వర్క్‌షాపునకు హాజరై ప్రసంగించారు. హైకోర్టులో కూల్చివేతలు చేపట్టడం లేదంటూ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. స్టే ఉన్నప్పటికీ కూడా కూల్చివేతలు చేపట్టడం సరికాదని విమర్శించారు. మరోవైపు ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతగాక, కూల్చివేతలకు ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. పార్టీ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బద్దం లింగారెడ్డి, పెద్దపెల్లి పురుషోత్తం, నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, అరుముల్ల పోషం, అమురాజుల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మందమర్రిలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మందమర్రి, నవంబర్ 9: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల సందర్భంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరచడంలో విఫలం అయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన పార్టీ జిల్లా మహాసభల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేయకుండా హైడ్రా పేరుతో చెరువులు, కుంటలు ఆక్రమించారంటూ పేద మధ్య తరగతి ప్రజల ఇండ్లను ధ్వంసం చేసిందన్నారు. మూసీలో కలుషితాలను కలిపే కంపెనీల పైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా మూసీ సుందరీకరణ, ప్రక్షాలన చేస్తామనడం మంచి నిర్ణయం కాదన్నారు. దామగుండం అడవిలో రాడార్ నిర్మానానికి 12 లక్షల చెట్లను పరికి వేయడం పర్యావరణాన్ని ధ్వంసం చేయడమేనన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, ఇతర కార్యక్రమాలు చేపట్టేముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపడం లేదని ప్రశ్నించారు. శ్రావణపల్లి బొగ్గు గనిని సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ తీశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, జీ రాములు, భూపాల్, పైళ్ల ఆశయ్య, సంకె రవి, దూలం శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు.

అర్హులందరినీ ఓటరుగా నమోదు చేయాలి

• కుమం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 9: జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అధికారులు, సిబ్బందిని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. ఓటరు నమోదు సవరణల కోసం శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేక ప్రచార రోజుల్లో భాగంగా బీఎల్వోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆర్డీవో లోకేశ్వరరావు తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులందనీ ఓటరుగా నమోదు చేసేందుకు శని, ఆదివారాల్లో ప్రత్యేక ప్రచార రోజులుగా ఓటరు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఫాం-6, అభ్యంతరాలకు ఫాం-7, సవరణలకు ఫాం-8 ద్వారా నమోదు చేస్తామమని 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిని ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 పై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి జిల్లాలో పర్యటించి పలు సలహాలు సూచనలు చేశారని ప్రతి అధికారి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, నవంబర్ 9 : మండలంలోని సోనాపూర్(304), బంబార(301,302), గోయగాం గ్రామాల్లోని(303) పోలింగ్ కేంద్రాలను వాంకిడి తహసీల్దార్ రియాజ్ అలీతో కలిసి ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు సందర్శించి, పలు సూచనలు చేశారు. రెబ్బెన, నవంబర్ 9 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని రెబ్బెన తహసీల్దార్ రామ్మోహన్‌రావు సూచించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా వంకులం పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటరు జాబితా పరిశీలించి అధికారుల, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

తాండూర్, నవంబర్ 9 : ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి మండలంలోని అచ్చలాపూర్, గోపాల్‌నగర్‌లో 130, 145, 146, 147, పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ పరిశీలించి బీఎల్వోలకు పలు సూచనలు చేశారు.

సిర్పూర్(టీ), నవంబర్ 9 : మండలకేంద్రంలోని పోలింగ్ బూత్‌ను తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. ఓటరు నమోదుపై బీఎల్వోలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బిఎల్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే పరిశీలన

సర్వేను పరిశీలిస్తున్న మంచిర్యాల అదనపు కలెక్టర్ మోతీలాల్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

నమస్తే నెట్ వర్క్, నవంబర్ 9: మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శనివారం అన్ని మండలాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసాగింది. సర్వేను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా అధికారులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో సర్వేను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. జైపూర్ మండలంలోని ఇందారంలో సర్వేను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఖాసీం మహమ్మద్, మండల ప్రత్యేకాధికారి, జడ్పీసీఈవో గణపతితో కలిసి పరిశీలించారు. చెన్నూర్ మండలంలోని చెల్లాయిపేట, అంగ్రాజ్‌పల్లిలో సర్వేను డీపీవో వెంకటేశ్వర్ రావు పరిశీలించారు. కాగజ్‌నగర్‌లోని రైల్వే స్టేషన్, గౌతమి నగర్‌లలో కొనసాగుతున్న సర్వేను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పరిశీలించారు. ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

నస్పూర్, నవంబర్ 9 : ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్, అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు అవసరమైన సామగ్రిని అధికారులు సమకూర్చాలన్నారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ మోతీలాల్ అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పేరిట సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

• ప్రజలకు పోలీసు అధికారుల హెచ్చరిక

తాండూర్, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పేరిట సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని తాండూరు సీఐ కే కుమారస్వామి అన్నారు. సర్వే పేరిట ఎవరైనా ఫోన్‌లో కానీ, నేరుగా కానీ మిమ్మల్ని సంప్రదించినప్పుడు ఆధార్ నంబర్ తప్ప ఇతరత్రా ఓటిపీ, బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డు నంబర్, క్రెడిట్ కార్డుల నంబర్లు, వివరాలు తెలుపాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా ఇంటికి వస్తే వెంటనే 100 నంబర్‌కి డయల్ చేసి పోలీసులను సంప్రదించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాల విషయంలో తప్పనిసరిగా గోప్యత పాటించాలని కోరారు. సర్వే వారికి సెల్ ఫోన్ కూడా ఇచ్చే అవసరం ఉండదని సూచించారు. సర్వే అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని ఆయన చెప్పారు.

సర్వేపేరుతో లింక్‌లను ఓపెన్ చేయద్దు

జైనూర్,నవంబర్ 9: సమగ్ర కుటుంబ సర్వే పేరుతో వచ్చే లింకులు ఓపెన్ చెయ్యొద్దని, ప్రజలు జాగ్రత్త వహించాలని జైనూర్ ఎస్ఐ డి.సాగర్ అన్నారు. లింకులు తెరవొద్దని, వచ్చిన ఓటీపీ నంబర్ చెప్పొద్దనిన్నారు.

వాట్సాప్ మెస్సేజ్‌లతో మోసాలు..

మందమర్రి, నవంబర్ 9: మొబైల్ వాట్సాప్‌లకు వచ్చే గుర్తు తెలియని ఏపీకే అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయవద్దని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ సూచించారు. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిర్రకుంట గ్రామానికి చెందిన మేసినేని రాజేందర్ మొబైల్‌కు అక్టోబర్ 9న వాట్సాప్‌కు ఏపీకే ఫైల్ రాగా అతను చూసుకోకుండా క్లిక్ చేయడంతో తన మొబైల్‌పై నియంత్రణ కోల్పోయి అతనికి తెలియకుండానే తన బ్యాంకు ఖాతా నుంచి రూ.50 వేలు పోయినట్లు మెసేజ్ రావడంతో సైబర్ మోసానికి గురైనట్లు గుర్తించి 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రాజేందర్ ఫిర్యాదుపై శనివార కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రెబ్బెన, నవంబర్ 9: ప్రజలందరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ సూచించారు. రెబ్బెన మండలం నేర్పల్లి గ్రామంలో కళాజాత బృందం సభ్యులతో సమాజంలో జరుగుతున్న పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొబైల్ లలో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయవద్దని, మేసేజ్ లకు రిప్లై కూడా ఇవ్వొద్దని, గుడుంబా, గంజాయి, పేకాట లాంటి వ్యసనాలు, మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు.

నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి కల్పనకు కృషి

• ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

సీసీసీ నస్పూర్, నవంబర్ 9: నిరుద్యోగుల ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తానని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమంలో నాలుగు జిల్లాల్లో దాదాపు 3,36,362మంది ఓటు నమోదు చేసుకున్నారని, అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 76 వేలు, అత్యల్పంగా మంచిర్యాల జిల్లాలో 28,567 ఓట్లు నమోదు అయినట్లు తెలిపారు. గతం కంటే ఈసారి ఎక్కువగా ఓటరు నమోదు జరిగిందన్నారు. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9 వరకు మరోసారి ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తారని, నమోదు చేసుకోని వారు తప్పని సరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాను ఎమ్మెల్సీగా గెలుపొందిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. స్థానికులకు 60 శాతం అవుట్ సోర్సింగ్ ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. దాదాపు 30 సంవత్సరాలుగా విద్యా వ్యవస్థలు సేవలందిస్తున్న తనను ఆదరిస్తే ప్రభుత్వం తీసుకువచ్చే కొత్త విద్యా విధానంలో ఉన్నతమైనా సలహాలు, సూచనలు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా డోర్ టూ డోర్ పట్టభద్రులను కలుస్తున్నట్లు చెప్పారు. తనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్న ట్రస్మా అసోసియేషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో టస్మా అసోసియేషన్ నాయకులు మల్లెత్తుల రాజేంద్రపాణి, రేగళ్ల ఉపేందర్, శ్యాంసుందర్‌రెడ్డి, జుల్ఫేఖర్, మైదం రామకృష్ణ, ఊట్ల సత్యనారాయణ, అంబాల రాజ్‌కుమార్, బషీర్, రామకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మమత, మానస, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ గనులపై ప్రచారం..

శ్రీరాంపూర్, నవంబర్ 9 : శ్రీరాంపూర్ ఏరియా గనులపై, శ్రీరాంపూర్ కాలనీలో పట్టభద్రుల అభ్యర్థి నరేందర్‌రెడ్డి ప్రచారం చేశారు. శ్రీరాంపూర్ కాలనీలోని కార్మికుడి విగ్రహానికి పూలమాలలు వేసి సింగరేణి మృత కార్మికులకు నివాళులర్పించారు. అనంతరం శ్రీరాంపూర్‌లోని ఆర్కే 7, న్యూటెక్, ఆర్కే 6, ఎస్ఆర్పీ 1, 3గనులపై కార్మికులను కలిసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి పట్టభద్రులు గెలిపించాలని కోరారు. విద్యావంతుడిగా, విద్యా సంస్థల ద్వారా సేవ చేశానని చెప్పారు. గ్రాడ్యుయేట్‌ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగెల్ల ఉపేందర్, శ్రీరాంపూర్ అధ్యక్షుడు మైదం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉట్ల సత్యనారాయణ, కృష్ణారెడ్డి, బండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్ష గడువు పొడిగింపు

కాగజ్‌నగర్, నవంబర్ 9: కాగజ్‌నగర్ పట్టణంలోని నవోదయ విద్యాలయంలోని 9వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ పార్వతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ నెల 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నస్పూర్, నవంబర్ 9 : మంచిర్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు కాజల్, కౌశిక్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బుచ్చన్న, పీడీ సుదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చారని తెలిపారు. వీరిని